కామెడీ కథ

పద్మనాభం సీనియర్ అసిస్టెంట్. హోదాలోనే కాదు, వయసులోనూ సీనియరే. సుమారు యాభై ఏళ్లుంటాయి. అయితే జుట్టుకు రంగు పట్టిస్తూ వయసు కనిపించనివ్వడు. డ్యూటీలో పెర్ఫెక్ట్. ఎవరి పనైనా ఇట్టే చేసిపెడతాడు. అలాగని ఆమ్యామ్యాల జోలికి వెళ్లడు.

పందాలు కాయడం అతడి హాబీ. పందెంలో అతగాడిని ఓడించిన మగధీరుడింతవరకు పుట్టలేదు. ఎప్పటికైనా పద్మనాభాన్ని పందెంలో మట్టికరిపించలేకపోతామా అన్న ధీమా మాత్రం స్టాఫ్‌లో ఉంది. అంతా ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్నారు.

ఇలా ఉండగా ఓరోజు శేషాచలంగారు ఎమ్.ఆర్.ఓ.గారితో ఏదో పెళ్లి విషయమై మాట్లాడ్డానికి ఆఫీసుకి వచ్చారు. ఆ ఊళ్లో శేషాచలంగారంటే తెలియని వాళ్లు లేరు. అయినా అవసరం ఉంటే తప్ప ఎవరూ అతడితో మాట్లాడే సాహసం చెయ్యరు. కారణం తిట్లతో సంభాషణ ప్రారంభించడం అతగాడి అలవాటు. ఇహ కోపం వస్తే చెప్పనవసరం లేదు.

శేషాచలం గారిని చూడడంతోనే జిల్‌మని వెలిగింది జూనియర్ అసిస్టెంట్ జగన్నాథం బుర్ర.

అంతే, మరి ముందు వెనుక ఆలోచించకుండా ''శేషాచలంగారి చేత ఎవరు తిట్లు మాన్పించగలిగితే వారికి ఐదొందలిస్తాను'' అంటూ పందెం కాసాడు.

''నేను రెడీ'' అన్నాడు పందాల పద్మనాభం.

''సరే, నీకు వారం రోజులు గడువిస్తున్నాను. నీ ప్రయత్నం ఫలించకపోతే నువ్వే నాకు ఐదొందలివ్వాలి. అందుకు సిద్ధమేనా?'' అడిగాడు జగన్నాథం.

''ఓ యస్''-తల పంకించాడు పద్మనాభం.

అప్పటికప్పుడు టైపిస్టు తాతారావుని మధ్యవర్తిని చేసి అతడి చేతిలో చెరో ఐదొందలు ఉంచారు.

ఈసారి పద్మనాభం పందెంలో చిత్తయిపోవడం ఖాయమనుకున్నారంతా. ఏది ఏమైనా వారం రోజులు వేచి చూడాలి. ఈ ఉత్కంఠను భరించలేకుండా ఉన్నారు.

★ ★ ★

''నాకో చిన్న సందేహం గురువుగారూ'' దారినపోతున్న శేషాచలాన్ని ఆపి వినమ్రంగా అడిగాడు పద్మనాభం.

''ఆదేమిటో తొందరగా చెప్పి తగలడు. త్వరగా నేనింటికెళ్లకపోతే పిల్లగాడిదలు నన్నుకు ఛస్తారు'' అన్నాడు శేషాచలం నొసలు చిట్లిస్తూ.

''ఏం లేదండి. ప్రతి మాట మీరు తిట్టుతోనే ప్రారంభిస్తుంటారు తథాస్తు దేవతలుంటారన్న భయం లేదా మీకు'' మెల్లగా డౌటు వెలిబుచ్చాడు పద్మనాభం.

# పందాల పద్మనాభం



''అంటే ఏం?''

''పెద్దోళ్లుగాని తథాస్తు అన్నారంటే అది అక్షరాలా జరిగి తీరుతుందని చిన్నప్పుడు మా తాతయ్య చెప్పేవాడు''

''ఆలి అడుక్కు తినా, అన్నీ తెలిసే నన్నడగడం దేనికి?''

''నన్నంటే అన్నారుగాని నా భార్యనంటే మాత్రం నేనూరుకోనండోయ్'' చలం మాటలకు ఉక్రోషంతో ఊగిపోయాడు పద్మనాభం.

''ఊరుకోకపోతే... కయ్యానికి కాలుదువ్వుతున్నట్టున్నావ్. ఊరుకోకపోతే ఉరేసుకో''

''మీరింటికి వెళ్లగానే మీ ఆవిడ కడుపునొప్పితో బాధపడుతూ వుంటుంది. అది చూడలేక మీరే ఆ పని చెయ్యాలసి ఉంటుంది'' కసిగా మాటకు మాటిచ్చి అక్కడ నుంచి చల్లగా జారుకున్నాడు పద్మనాభం.

'వెధవ, ఎంత మాటన్నాడు' తనలో తను గొణుక్కుంటూ ఇంటి ముఖం పట్టాడు శేషాచలం.

గడపలో కాలుపెట్టాడో లేదో భార్య కడుపు నొప్పితో విలవిలలాడిపోతూ కనిపించింది. అర్ధాంగిని ఆ స్థితిలో చూసేసరికి శేషాచలానికి కాళ్లూచేతులూ ఆడలేదు. సమయానికి పిల్లలు కూడా ఇంట్లో లేరు. ఏం చేయాలో పాలుపోక వాము, జీలకర్ర కషాయం తాగించి ఇచ్చాడు. ఏం చేసినా ఫలితం కనిపించడం లేదు. బాధ భరించలేక పెంకులెగిరిపోయేలా గగ్గోలు పెడుతోందామె.

శేషాచలానికి పద్మనాభం మాటలు గుర్తుకొచ్చాయి. కొంపదీసి వాడా మాటలంటున్నప్పుడు తథాస్తు దేవతలు.... ఆ ఊహకు ఉక్కిరిబిక్కిరయ్యాడు. అంతే. ఆరోజు లగాయితూ అతడి నోటి వెంట తిట్టు వెలువడితే ఒట్టు. ఉన్నపళంగా అతడిలో వచ్చిన మార్పుకు జనం ఆశ్చర్యపోయారు. గెలుపు నాదే అంటూ తాతారావు దగ్గర నుంచి వెయ్యి రూపాయలు లాగేసుకున్నాడు పద్మనాభం.

శేషాచలం నోటికి అతడెలా తాళం వేసాడో తెలీక వెర్రిమొహం పెట్టాడు జగన్నాథం.

ఇక స్టాఫ్ సంగతి సరేసరి. పద్మనాభాన్ని గెలవడం ఎవరితరం కాదన్న నిర్ణయానికొచ్చేశారు.

అసలు జరిగిందేమిటంటే- పద్మనాభం తన సహధర్మచారిణిని శేషాచలం గారింటికి పంపి ఆయన సతీమణి చేత అలా నాటకం ఆడించాడు. ఎలాగో అలా మగడిలో మార్పొస్తే చాలురా దేవుడా అనుకుందా సాధ్వీమణి. అందుకే ఆమె ఆడమన్నట్టు ఆడింది.

అంతలో పద్మనాభానికి భీమిలి బదిలీ అయింది.

''ట్రాన్స్‌ఫర్ మీద మీ ఆఫీసుకొచ్చిన పద్మనాభం అఖండుడు. మేమంతా అతగాడిని పందాల పద్మనాభం అంటాం. పొరపాటున కూడా మీరెవరూ అతడితో పందెం కాయకండి. ఇక్కడ మా ఆఫీసులో అంతా అతడి చేతిలో చిత్తుగా ఓడిపోయారు'' అంటూ భీమిలి ఎమ్ఆర్ఓ భీషణరావుగార్ని ఫోన్లో హెచ్చరించాడు సబ్బవరం ఎమ్ఆర్ఓ.

అతని హెచ్చరికకు నవ్వుకున్నాడు భీషణరావు. ఎలాగైనా పద్మనాభాన్ని పందెంలో ఓడించి తన గొప్పతనం ఏమిటో సబ్బవరం ఎంఆర్ఓకి తెలియచెప్పాలనుకున్నాడు.

అనుకున్నదే తడవుగా పద్మనాభాన్ని తన రూంకి పిలిపించాడు.

''నమస్తే'' చేతులు జోడిస్తూ వినయంగా నిలబడ్డాడు పద్మనాభం.

''రండి కూర్చోండి''

బాస్ పిలుపుకి కారణం తెలియక నిలబడే దిక్కులు చూడసాగాడు పద్మనాభం.

''మీరు సబ్బవరంలో ఉండేటప్పుడు అందరితో పందాలు కాసేవారట'' మెల్లగా అతణ్ణి ముగ్గులోకి దించాడు భీషణరావు.

''అదేం లేదు సార్'' తెగ మొహమాటపడిపోతూ అన్నాడు పద్మనాభం.

''భయపడకు. నిజం చెప్పు'' అభయమిస్తూనే ఒత్తిడి చేసాడు భీషణరావు.



''నాకు నేనుగా ఎప్పుడూ వరుతోనూ పందాలు కాయను సార్. కావాలని ఎవ్వ ా నాతో బెట్ కాస్తే మాత్రం నేనూరుకోను'' అన్నా ు పద్మనాభం.

''ఎందుకో నిన్ను చూస్తే ాకూ నీతో పందెం కాయాలనిపిస్తోంది''

''అదేమిటి సార్ మీతో నా పందెమా?'' నోరు వెళ్లబెట్టాడు పద్మనాభం.

''పర్వాలేదు. సరదాగా దేని ద్దైనా పందెం కాయి. నేనేమీ అనుకోను. నిజానికి నేన ా చిన్నప్పుడు మిత్రులతో పందాలు కాసేవాణ్ణి'' ( త్సహించాడు భీషణరావు.

''నన్ను మరీ ఇబ్బంది పెడ్ స్తున్నారు. సరే, ఆడిగారు గనక చెబుతున్నాను. మీ వ ఖాన్నిబట్టి చూస్తే మీ వీపు మీద సెనగబద్దంత పు ట్టుమచ్చ ఉండాలి'' అన్నాడు పద్మనాభం.

''అంటే నువ్వు ముఖం చూ శరీరం మీద మచ్చలెక్కడున్నాయో చెప్పగలవన్నమ ు. వింతగా ఉందే'' అన్నాడు భీషణరావు అతడి మ టలకు అమితాశ్చర్యపోతూ.

''అవున్సార్. నేనీమధ్య కాస్త ్స రీడింగ్ అలవాటు చేసుకున్నాను''

''నువ్వే రీడింగు చేస్తున్నావ్ నాకు తెలీదుగానీ నా వీపు మీద మాత్రం మచ్చలే లేవు'' నిక్కచ్చిగా చెప్పాడు భీషణరావు.

''మీ మచ్చ మీకు కనిపించ గనక అలా అంటున్నారు. నిజంగానే మీ వీపు మీ పుట్టుమచ్చ ఉంది. మీ ుద మీకంత నమ్మకముంటే వెయ్యి రూపాయలు పం ెం కాయండి'' రెచ్చగొడుతున్నట్టుగా అన్నాడు ప నాభం.

భీషణరావుకి తన వీపు మీద పుట్టుమచ్చ ఏదీ లేదని బా తెలుసు. ఇప్పుడీ విషయంలో పందెం కాస్తే అత గా ు ఓడిపోవడం ఖాయమనిపించింది. అంతే, 'నేను పం ానికి సిద్ధం' అన్నాడు తపీమని.

''సార్, బాగా ఆలోచించుకుని బెట్ కాయండి. నా తో తలపడి గెలిచిన వారెవరూ ఇంతవరకు లేరు. ఆ తర ్వత మళ్లీ...''

''మర్రేం పర్వాలేదు. నీ సంగతి తెలిసే నేనీ పందానికి సిద్ధ మయ్యాను'' దమ్ముంటే కాస్కో అన్నట్టుగా పలి కా ు భీషణరావు.

'సరే స్టాఫ్ అందర్నీ పిలిపించండి. మీ వీపు మీద ఉన్న మచ్చని చూపిస్తాను. క్షమించండి మీ వీపు మీకు కన డదు గనక''

'నాకేం అభ్యంతరం లేదు. ఇప్పుడే మన వాళ్లందర్నీ పిలి స్తాను. నీ ఓటమి అంగీకరించేటట్టు చేస్తాను'' అం ూ సిబ్బందిని లోపలకు రమ్మని కబురుచేశాడు భీష ారావు.

ాస్ ఆదేశానుసారం బిలబిలా లోపలకు ప్రవేశిం చార స్టాఫ్.

ర్టు పైకెత్తి అందరికీ తన వీపు చూపించాడు భీషణరావు.

పుట్టుమచ్చ ఏదీ లేదని నిర్ధారణ కావడంతో పద్మ భాన్ని గేలి చేస్తున్నట్టుగా అంతా దిక్కులు పిక్కటిల్లే నవ్వారు.

నలుగురిలో తల తీసేసినట్టయింది పద్మనాభా కి ఈ పరాభవాన్ని భరించలేనన్నట్టు బాస్‌కి వెయ్యి రూ యలు చెల్లించి అక్కడ నుంచి ఒక్క ఉదుటున బయ పడ్డాడు.

వెంటనే విజయగర్వంతో సబ్బవరం ఆఫీసరు ఫోన్ చేసి పద్మనాభం తన చేతుల్లో ఎలా చిత్తయిందీ రించాడు భీషణరావు.

''అతడితో ఏ విషయం మీద పందెం కాసారు?'' అడిగాడు సబ్బవరం ఎమ్మార్వో.

''నా వీపు మీద పుట్టుమచ్చ ఉందన్నాడు ప నాభం. లేదన్నాను నేను. పందెం వెయ్యి రూపాయ పాకింది. వెంటనే నా షర్టు తీసి స్టాఫ్ అందరికీ చూ చాను. పుట్టుమచ్చ ఏదీ లేదని నిర్ధారణ కావడంతో మ కిమ్మనకుండా వెయ్యి రూపాయలు చెల్లించి మొహం చెల్లక సెలవుపెట్టి పలాయనం చిత్తగించాడు''

భీషణరావు ఆ మాట అంటున్నప్పుడు అతడి కంఠంలో విజయగర్వం తొణికిసలాడుతోంది.

''అలాగా! మీ స్టాఫ్ అందరి ముందు మీ చే చొక్కా విప్పిస్తానని మాతో ఐదు వేలు బెట్ కాసి మ మీ ఆఫీసుకొచ్చాడు పద్మనాభం. గెలుపు మీదా? అత డిదా?'' అడిగాడు సబ్బవరం ఆఫీసరు.

నోరెళ్లబెట్టాడు భీషణరావు. ★

**దూరి వెంకటరావు**